05ATP09_05ATP09.qxd 09-04-2026 PM 11:28 Page 1



## ఘనంగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

భారతీయ భీమ్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పేచెర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా యర్రగుంటపల్లి లోని విన్సెంట్ ఫెర్రర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అప్పేచెర్ల ప్రసాద్ మాట్లాడుతూ అనంత జిల్లా అప్పుడు బడుగు బల హీన వర్గాల ఆశాజ్యోతి వికలాంగుల ఆత్మ బంధువు డాక్టర్ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అనంతపురం జిల్లా పేద ప్రజలకు చేసిన సేవ కార్యక్రమాలను గుర్తుచేశారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ చేసిన సేవలను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డీటి సంస్థకు ఎఫ్‌సిఆర్ఏను పునరుద్దరణ చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, మంజల, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెద్దక్క, పూసల నరసింహ, వెంకీ, సాయి, మంజులూరు లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద శుభ్రం చేయించాలని కమిషనర్‌కు వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ సర్కిల్‌లో వున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుభ్రం చేయించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు గురువారం మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 14వతేదీన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహం వద్ద వున్న చెత్తాచెదారం తొలగించి నీటితో శుభ్రం చేయించి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయించాలని కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎం.పెద్దిరాజు, రామమోహన్, పెద్దగిరి, పెద్దరాజు, మద్దిలేటి, శివ, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం, రిజిస్ట్రేషన్ సేవలపై ప్రజలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న సబ్ రిజిస్ట్రార్

యాడికి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం సమాచార హక్కుచట్టం 2025, రిజిస్ట్రేషన్ సేవల గురించి సబ్ రిజిస్ట్రార్ షేక్ జాఫర్‌సాదిక్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సబ్ రిజి స్ట్రార్ షేక్ జాఫర్‌సాదిక్ మాట్లాడుతూ పబ్లిక్ డేటా ఎంట్రీ, స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన తీసుకొనుట, ప్రజలకు జరుగు లాభాల గురించి రిజిస్ట్రేషన్ సేవలను ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## హోటళ్లను తనిఖీ చేసిన తహాశీల్దార్



సిలిండర్లను సీజ్ చేసిన తహాశీల్దార్

యల్లనూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

యల్లనూరు మండల కేంద్రంలోని హోటళ్లపై గురువారం తహాశీల్దార్ రాము రెవెన్యూ సిబ్బందితో కలిసి అకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలువురు హోటళ్ల నిర్వాహకులు కమర్షియల్ సిలిండర్లకు బదులుగా డొమెస్టిక్ సిలిండర్లు వాడుతుండడంతో సదరు సిలిండర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ మాట్లాడుతూ హోటళ్లలో కమర్షియల్ సిలిండర్లు మాత్రమే వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పాలిట పెన్నిధి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్



ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

యాడికి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

బడుగు, బలహీన పేదల పాలిటి పెన్నిధి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని పలువురు కొనియాడారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది పాఠశాల సమీపంలో ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ గతంలో ఆర్డీటి సంస్థ ద్వారా పాఠశాలలో పేద పిల్లల చదువు కోసం 57 లక్షల రూపాయలు వెచ్చించి అదనపు తరగతి గదులు నిర్మించడమైనది. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సహకారంతో ఈరోజు పిల్లలు సౌకర్యవంతంగా విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకమైన ప్రాధాన్యత కనబరుస్తూ పేద పిల్లల అభ్యున్నతి కోసం అనేక ఉచిత పాఠశాలలు, భోజనం, పుస్తకాలు, దుస్తులు ఉచితంగా అందజేస్తూ పేదవారికి విద్యను అందించిన మహనీయుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం స్వర్ణ గంగ, రవికుమార్‌లు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారిస్, రాజు, జయలక్ష్మి, శ్రీదేవి, లక్ష్మీకాంతం, శివ, చంద్రకళ, మంజుల, వాణి, ఫరీదా, నవీన్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ

పుట్లూరు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పుట్లూరు మండలం తక్కళ్లపల్లి రోడ్డులో ఎస్ఐ సురేంద్రబాబు గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వాహనదారుల లైసెన్స్‌లు, ఆర్‌సి, తదితర వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో ఆర్‌సిలు, లైసెన్స్‌లు, హెల్మెట్లు కలిగి వుండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను వాహనాల్లో తరలించరాదని, అతివేగం ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని ఎస్ఐ వాహనదారులకు తెలియచేశారు. ఈ తనిఖీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు - ఎస్సై



మైనర్ల డ్రైవింగ్‌లో పట్టబడిన తల్లిదండ్రులుతో మాట్లాడుతున్న ఎస్సై

గుమ్మఘట్ట ఏప్రిల్ 09 ప్రభాత వార్త

మైనర్లు డ్రైవింగ్ చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని గుమ్మఘట్ట ఎస్సై చిన్న రాయుడు తెలిపారు మైనర్లకు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వొద్దని, ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని మండలంలోని వివిధ గ్రామాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించి మైనర్లు నడుపుతున్న ద్విచక్ర వాహనలను స్వాధీనం చేసుకున్నారు. మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులను స్థానిక పోలీస్ స్టేషన్ కు పిలిపించి గురువారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై చిన్నరాయుడు మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం, నడపమని ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపైనా, వాహన యజమానులపైనా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్ల డ్రైవింగ్పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, ఎవరైనా మైనర్లు ద్విచక్ర వాహనం నడుపుతుంటే రూ.5 వేల జరిమానాతో పాటు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుంటామని స్పష్టం చేశారు. మరియు ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించాలని హెచ్చరించారు.

## తిమ్మాపురంలో ఘనంగా ఫాదర్ జయంతి




ఫాదర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న దృశ్యం

కంబదూరు , ఏప్రిల్ 9, ప్రభాతవార్త

కంబదూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో గురువారం మాజీ సర్పంచ్ సంధ్య హరనాథ్ ఆధ్వర్యంలో ఆర్డీటీ వ్యవస్థాపకుడు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఫాదర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కరువు జిల్లా అయిన అనంతలో బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఫాదర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బసప్ప స్థానిక నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అంగళ్ల ఆకస్మిక తనిఖీ



అంగళ్లను తనిఖీ చేస్తున్న ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ గణేష్

అగళి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ గణేష్ అగళి మండలంలోని దుఖానాలను, అంగళ్లను ఆకస్మికంగం తనిఖీ చేశారు. ఇటవల కల్తీ పాలను సేవించి పదుల సంఖ్యలో ప్రజలు మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. దుకాణంలోని వస్తువులను పరివీలించడంతోపాటు గడువు దాటిన వస్తువులను కూడా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ గుర్తించారు. బేకరీలకు వెళ్లి నాణ్యమైన పదార్థాలను తయారు చేసి ప్రజలకు విక్రయించాలని, కల్తీ నూనె, కల్తీ పిండి ఇలాంటివి వాడి కల్తీ ఆహార పదార్థాలను తయారు చేసి ప్రజలకు విక్రయించ రాదని, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడరాదని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఈ సందర్భంగా తెలిపారు. హోటళ్లను, బేకరీలను, ప్రావిజన్ స్టోర్లను నిషితంగా తనిఖీ చేశారు.

## షిరిడిసాయినాథునికి పంచామృతాభిషేకాలు

తాడిపత్రిటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శివసాయిమందిరములో షిరిడిసాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలతో పాటు మధ్యాహ్నాహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## వాటర్ ప్లాంట్ కార్యాలయ ఏర్పాటుకు స్థలం కేటాయించండి

**- అహుడా చైర్మన్ టిసి వరుణ్ కు వాటర్ ప్లాంట్ అసోసియేషన్ విజ్ఞప్తి..**

అనంతపురం, వైద్యం ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వాటర్ ప్లాంట్ యాజమాన్యాలను కేటగిరి 3 లోకి తీసుకు రావడం ద్వారా కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గిస్తామని ఇచ్చిన హామీ మేరకు దాన్ని అమలు చేయడం శుభ పరిణామం. తమ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతున్న కూటమి ప్రభుత్వ రుణం తీర్చుకునేందుకు తాము ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని వాటర్ ప్లాంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ అన్నారు. వాటర్ ప్లాట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గం నూతనంగా ఏర్పాటైన సందర్భంగా గురువారం వారు అహుడ చైర్మన్ టిసి వరుణ్ ను స్థానిక రామ్ నగర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ మాట్లాడుతూ.. వాటర్ ప్లాంట్ అసోసియేషన్ కార్యాలయ ఏర్పాటుకు అనంత జిల్లా కేంద్రంలో ఒకటిన్నరసెంట్ స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అహుడా చైర్మన్ టిసి వరుణ్ స్పందిస్తూ.. తప్పకుండా మీకు స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని అభివృద్ధిని కోరుకుంటుందని, మీరు కూడా కూటమి ప్రభుత్వానికి బాసటగా నిలవాలని వరుణ్ వారికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వాటర్ ప్లాంట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు జగన్ మురళీకృష్ణ ఏంవీ రమణ తాతయ్య బాబు తదితరులు పాల్గొన్నారు.

## గురుగుంట్లలో పర్యటించిన మాజీ మంత్రి శైలజానాథ్



వైఎస్ఆర్సిపి కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సాకే శైలజానాథ్

శింగనమల ఏప్రిల్ 09 ప్రభాతవార్త

మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామంలో గురువారం మాజీ మంత్రి నియోజవర్గ సమన్వయకర్త సాకే శైలజానాథ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఎస్సీ, బీసీ, ఓసి కాలనీ లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతోకలిసి ఇంటింటికి వెళ్లిఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి, సర్పంచ్ వెంకట రాముడు, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు.ఆంజి ,నాయకులు రామకృష్ణ రెడ్డి, ఆదిరెడ్డి, జగన్, నాగలింగ, పుల్లప్ప, భాస్కర్ రెడ్డి, బెస్త గోపాల్, వీరాంజినేయలు పాల్గొన్నారు.

## ఘనంగా 56వ ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి వందనం చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఓబులేసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర సమన్వయ కర్త నరేష్ యనమల హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేష్ యనమల మాట్లాడుతూ..ఎన్ఎస్‌యుఐ ఇందిరాగాంధీ సారధ్యంలో ఆవిర్భావించిన నాటి నుంచి దేశంలో ఎన్నో విద్యా సంస్కరణలు కోసం అలుపెరుగని పోరాటాలు చేసి, అనేక సంస్కరణలని అమలు చేయించిన చరిత్రని ఆయన ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నాయకులు, అజయ్, నవీన్ సివి వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మినర్వా పాఠశాలలో

## ఘనంగా గ్రాడ్యుయేన్ డే వేడుకలు



గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

స్థానిక అశోక్‌నగర్‌లోని మినర్వా పాఠశాలలో ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులను విదాయ పరంగా ప్రోత్సహించడం కొరకు గ్రాడ్యుయేషన్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణ, జ్ఞానం, నైతిక విలువలతో ముందుకు కొనసాగాలని ఆశిస్తున్నాను. మినర్వా పాఠశాల విద్యార్థుల ప్రతిభ భవిష్యత్తులో మనపాఠశాల, విద్యార్థుల తల్లిదండ్రులు గర్వపడే స్థాయిలో ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

## గ్యాస్ సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలి




మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు బాలు

యాడికి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

గ్యాస్ సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాడికి మండల కేంద్రంలో ఇండియన్ గ్యాస్ వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురువారం రెండు లారీల్లో సిలిండర్లు వస్తే మధ్యాహ్నం 2 గంటలకే అయిపోయాయన్నారు. ఆటోల్లో సిలిండర్లు పల్లెలకు పంపిస్తున్నామని అధికారులు అంటున్నారు కానీ పల్లెల్లో ఎక్కడ చూసినా ఆటో వాళ్ళు ఆఫీస్ వద్దకు వెళ్లి తీసుకోవాలని చెబుతున్నారన్నారు. మరి ఈ సిలిండర్లు ఎక్కడికి పోతున్నాయని ఆయన ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో కార్యాలయం వద్దకు వచ్చే వినియోగదారులకు కనీసం తాగడానికి మంచినీటిని కూడా ఏర్పాటు చేయడం లేదన్నారు. కావునా పోలీసుశాఖ, రెవెన్యూశాఖ వారు దగ్గరుండి గ్యాస్ సిలిండర్లు అందరికి అందేలా చూడాలన్నారు. లేనిపక్షంలో ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ ప్రధాన కార్యదర్శి జానకిరాముడు, డేవిడ్, చంద్రశేఖర్, రమణయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

## నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత



మాట్లాడుతున్న స్పెషల్ ఆపీసర్ లోకేశ్వరరెడ్డి

నంబులపూలకుంట, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లి, నంబులపూలకుంట గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ లోకేశ్వర రెడ్డి నీటి భద్రత సాగు నీటి సంఘాల బాధ్యత అనే కార్యక్రమం సంబంధించి గ్రామసభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..భూగర్భ జలాల పెంపుదల కొరకు చేపట్టవలసిన 100 రోజుల ప్రణాళికను సిద్ధం చేయాలని గ్రామసభలలో పనులను గుర్తించి తీర్మానించారు. భూగర్భ జలాలు పెంపొందించాలంటే ముఖ్యంగా అన్ని కుంటలు, చెరువుల పునరుద్ధరణలో భాగంగా ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టే విధంగా కాంటూర్ కందకాలు త్రవ్వించడం, ఫామ్ పాండ్స్ నిర్మాణం, చెక్ డ్యామ్స్ నిర్మాణం, అలాగే కాలువలలో పూడిక తీయడం, సప్లై అండ్ ఫీడర్ ఛానల్స్‌ను పునరుద్ధరించడం, కట్ట బలోపేతం, కంప చెట్లు తొలగింపు వంటి పనులను ఈ 100 రోజుల కార్యచరణలో పునర్నిర్మించుకోవాలని తెలియజేశారు. అలాగే రైతులతో మాట్లాడుతూ.. ప్రతి రైతు ఎకరా (40 కుంటలు) పొలంలో 2 సెంట్లు నీరు ప్రవహించే పల్లానికి ఫామ్ పాండ్ నిర్మాణం చేపట్టాలని, పొలం చుట్టూ గట్లు నిర్మాణం చేసుకోవాలని, పొలాల్లో జనుము, జీలుగా,పిల్లి పెసర వంటి విత్తనాలు చల్లాలని, నేల కోతకు గురి కాకుండా గ్రీన్ కవర్ గా ఉపయోగపడుతుందని అలాగే వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు వారి పొలాలలో బోర్ వెల్స్ చుట్టూ రీఛార్జ్ పిట్ ఏర్పాటు చేయాలని, దీని వల్ల భూమిలో తేమ శాతం పెరిగి, మరియు భూగర్భ జలాలను పెంపొందించవచ్చు అని తెలియజేశారు. ఈ యొక్క జలధార జలహారతి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని, భూగర్భ జలాలు ప్రస్తుతం 20 మీటర్ల లోతులో ఉన్న దశ నుండి ఈ కార్యక్రమం ద్వారా నీటి మట్టాన్ని 3 నుండి 6 మీటర్లకు పెంచాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్‌తో పాటు ఎపిఓ శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ముబారక్, రమేష్, ఉపాధిహామీ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, గ్రామ రైతులు, సాగునీటి సంఘాల సభ్యులు మరియు ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నల్లచెరువు ఐ సి డి ఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో

## పోషణ పక్వాడ కార్యక్రమం



అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్న సూపర్వైజర్ జయమ్మ



నాటిక కళాబృందంచే మహిళలకు అవగాహన కల్పిస్తున్న కళాబృందం,

నల్లచెరువు ఏప్రిల్ 9 ప్రభాతవార్త

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాలను అనుసరించి జిల్లా బాలల సంరక్షణ విభాగం మరియు నల్లచెరువు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సెక్టర్ సూపర్వైజర్ జయమ్మ ఆధ్వర్యంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమంను మండలంలోని ఎస్సీ కాలనీ కమ్యూనిటీ భవనం నందు నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ జయమ్మ మాట్లాడుతూ కృషి సంక్షేమ ఆధ్వర్యంలో ఈనెల 9,వ తేదీ నుండి 20వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి సెంటర్ నందు పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహిస్తామని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కిషోర్ బాలికలు గర్భవతులకు కళాజాత బృందం చేత బాల్య వివాహాలు మరియు కౌమార దశలో గర్భధారణ వలన అనర్థాలు బాల్య వివాహ చట్టాలు బాలికల కు పుట్టబోయే బిడ్డకు తల్లిదండ్రి కి సమాజ పరంగా కుటుంబ పరంగా ఆర్థికంగా మానసికంగా ఎలాంటి అనర్థాలు జరుగుతు ఉన్నాయో కళ్ళకు కట్టినట్టుగా కళ జాత బృందం వారిచే జానపద గేయాలు నాటిక రూపంలో అవగాహన కల్పించారు కాలనీవాసులు అత్యంత ఆసక్తితో తిలకించారు ఈ కార్యక్రమంలో ఏపీఎం జయంతి, పిఓ నాగలక్ష్మి, శివ లత, సి ఆర్ పి లు, గర్భవతులు, బాలింతలు, స్థానిక అంగనవాడి సిబ్బంది సంఘం లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబాను దర్శించుకున్న కిమ్స్ సవేరా వైద్యబృందం



సాయిబాబాను దర్శించుకున్న వైద్య బృందం

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని సంజీవనగర్ 5వ రోడ్డులో వెలసిన శివసాయిమందిరం లోని షిరిడిసాయిబాబాను గురువారం కిమ్స్ సవేరా వైద్య బృందం దరిశ్ంచుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు మారుతిప్రసాద్‌శర్మ కిమ్స్ సవేర వైద్య బృందాన్ని శాలువాలతో సత్కరించి సాయిబాబా చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు. తాడిపత్రిని టెంపుల్ సిటీగా చేయడం తన ముఖ్య ఉద్దేశ్యమని మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి కిమ్స్ సవేరా వైద్య బృందానికి తెలియజేశారు.

## ఘనంగా ఫాదర్ ఫెర్రర్ జయంతి వేడుకలు

నల్లమాడ ఏప్రిల్ 09 ప్రభాతవార్త

ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకుడు ఫాదర్ ఫెర్రర్ 106 వ జయంతి వేడుకలను గురువారం నల్లమాడ, కొండ్రవారిపల్లి, స్థానిక ఎస్సీ కాలనీలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యాభివృద్ధికి దళితులు, మహిళలు, వికలాంగులకు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు దివంగత ఫాదర్ ఫెర్రర్ చేసిన కృషిని పలువురు కొనియాడారు. అనంతరం స్థానిక 30 పడకల ప్రభుత్వాసుపత్రి వద్ద కేకులు కట్ చేసి రోగులకు పాలు, బ్రెడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుట్టి నాగభూషణం నాయుడు, పేపర్ రామచంద్ర, నరసింహులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## తహాశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసిన రెవెన్యూ డివిజనల్ అధికారి

రామగిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త


తహాశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న రెవెన్యూ డివిజనల్ అధికారి

ధర్మవరం రెవెన్యూ డివిజనల్ అధికారి గురువారం రామగిరి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. కార్యాలయ కార్యకలాపాలు, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై విస్తృతంగా సమీక్ష చేశారు. ప్రజలకు సమయపాలనతో కూడిన, పారదర్శకమైన సేవలు అందించడం అధికారుల ముఖ్య బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజల వినతుల పరిష్కారానికి సంబంధించిన పిజీఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టెం)పై ప్రత్యేకంగా దృష్టి సారించి, అందిన ప్రతి వినతిని గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి, ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా పని చేయాలని ఆదేశించారు. కార్యాలయంలో రికార్డు గది నిర్వహణ, రిజిస్టర్ల నవీకరణ, దస్త్రాల భద్రత వంటి అంశాలను పరిశీలించి, అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ సురక్షితంగా భద్రపరచాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల నాణ్యతతో పాటు పౌరుల సంతృప్తి అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.

## పారదర్శకంగా ఇండ్లగణన చేపట్టండి

బత్తలపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త


శిక్షణలో భాగంగా మాట్లాడుతున్న ట్రైనర్ డేవిడ్

2027 సంవత్సరానికి సంబంధించి చేపట్టనున్న జనగణలో భాగంగా మొదటి దశలో ఇండ్ల గణనను పారదర్శకంగా చేపట్టాలని తహసీల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఇండ్ల గణన చేపట్టడానికి స్వర్ణ గ్రామంలోని ఉద్యోగులను ఎన్యూమరేట్లుగా వేసి మూడు రోజుల శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్ఓ డాక్టర్ కెఎస్. లక్ష్మీనరసింహాశర్మ అధ్యక్షతవహించగా తహసీల్దార్ స్వర్ణలత, ఎంపీడీఓ కార్యాలయ ఏఓ మల్లిఖార్జున ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల గణన మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ప్రతి ఎన్యుమరేటర్ ప్రతి ఇంటికి వెళ్లి ఇండ్ల సమాచారంతో పాటు ఇంటిలో నివసించువారు ఎంత మంది? ఇంటిని కట్టడానికి ఉపయోగించిన మెటిరియల్? త్రాగునీటి వాడకం? వారి కులం? ఆ ఇంటిలో నివసించు జంటలు? మరుగుదొడ్డి? తదితర 34 ప్రశ్నలకు ఎన్యూమరేట్లు సమాచారాన్ని సేకరించాలని సూచించారు. అనంతరం శిక్షణలో భాగంగా ఫీల్డ్ ట్రైనర్స్ డేవిడ్ ట్రైనర్డ్. రాజేంద్రప్రసాద్. వెంకటరెడ్డిలు పాల్గొని 45మంది ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మార్గదర్శకాలు, విదానాలు. క్షేత్రస్థాయి పనితీరుపై అవగాహన కల్పించారు.


శిక్షణకు హాజరైన ఎన్యూమరేట్లు

## జనగణన 2027 శిక్షణ కార్యక్రమం



కార్యక్రమంలో శిక్షణా అధికారులు మండల అధికారులు

పరిగి ఏప్రిల్ 9 (ప్రభాతవార్త ):

శ్రీ సత్యసాయి జిల్లా పరిగి మండలం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండలం లో ఏనుమిరేటర్ (జన గణన చేసే అధికారి ) గా గుర్తించ బడిన రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది మరియు సూపర్వైజర్స్ గా గుర్తించబడిన మండల స్థాయి అధికారులకు ఈ రోజు నుంచి 3 రోజుల పాటు జిల్లా స్థాయి లో ట్రైనింగ్ పొందిన ట్రైనర్ల ద్వారా శిక్షణ ఇవ్వబడునని పరిగి మండలం లో 90 మంది ఏనుమిరేటర్స్ , 18 మంది సూపర్వైజర్స్ మూడు బ్యాచ్ లు గాశిక్షణపొందబోతున్నారని మండల తహసిల్దార్ హసీనా సుల్తానా తెలియజేశారు

## జనగణన శిక్షణ కార్యక్రమం ప్రారంభం


శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసులు

వజ్రకరూరు ఏప్రిల్ 9 ప్రభాతవార్త

దేశ భవిష్యత్తు ప్రణాళికకు జనాభా గన న అత్యంత కీలకమని ఆర్డిఓ శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం జన గణన 2027 పై ఎన్యుమేటర్, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మే 1 నుండి 30 వరకు జనాభా గణన కార్యక్రమం జరుగుతుందన్నారు. మూడు దశలలో వివరాలను సేకరిస్తారన్నారు మొదటి దశలో గృహ గణన వ్యక్తిగత వివరాలను సేకరిస్తారని రెండవ దశలో జనాభా గణనతో పాటు కులగణన కూడా జరుగుతుందన్నారు. 33 అంశాలకు సంబంధించిన ప్రశ్నలు అడిగి ప్రజలు తెలిపిన సమాధానాలను ఎన్యుమేటర్లు నమోదు చేస్తారన్నారు. జనాభా గనన వివరాలుకు ప్రభుత్వం అందించే పథకాలకు ఎటువంటి సంబంధం ఉండదు అన్నారు. ప్రజలు కచ్చితంగా సమాచారాన్ని ఇవ్వాలన్నారు గృహ పరిస్థితులు సౌకర్యాలు గృహ అవసరాలకు సంబంధించిన వివరాలను సేకరిస్తారన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో తహసిల్దార్ నరేష్ కుమార్, ఏఎస్ఓ పర్వతప్ప, వివిధ శాఖల మండలాధికారులు, స్వర్ణ వార్డు సిబ్బంది, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## స్లాట్ బుకింగ్‌తో వేగవంతమైన రిజిస్ట్రేషన్ సేవలు

కనేకల్ ఏప్రిల్ 9 ప్రభాతవార్త:

భూములు, స్థలాలు మరియు ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు గతంలో ఉండేవి. ఈ సమస్యకు పరిష్కారంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్ విధానం ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారుతోంది అని కనేకల్ సబ్‌రిజిస్ట్రార్ బసవరాజు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, స్లాట్ బుకింగ్ ద్వారా ముందుగానే సమయం కేటాయించుకోవడం వల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కేవలం 15 నుంచి 20 నిమిషాల్లోనే పూర్తవుతుందని చెప్పారు. దీంతో కార్యాలయాల్లో రద్దీ తగ్గడంతో పాటు ప్రజలకు సమయం కూడా ఆదా అవుతుందని వివరించారు. ఇకపై రిజిస్ట్రేషన్ కోసం రోజులు తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, సులభంగా స్లాట్ బుక్ చేసుకుని సేవలు పొందవచ్చని ఆయన సూచించారు. ప్రజలందరూ ఈ విధానాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హేమలత, అటెండర్ సికిందర్ ఖాన్, రహమాన్, స్టాంప్ రైటర్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణ సర్వే ప్రతిష్టాత్మకంగా చేయండి తహసిల్దార్ లక్ష్మీనరసింహం

అమరాపురం ఏప్రిల్ 9 ప్రభాతవార్త


మాట్లాడుతున్న తహసిల్దార్ దృశ్యం

మండల కేంద్రంలో ఉన్న డిఆర్డిఏ వెలుగు సమావేశ భవనంలో జనగణ శిక్షణ తరగతులను తహశీల్దార్ లక్ష్మీనరసింహం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ లక్ష్మీనరసింహం మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులను మూడు రోజుల పాటు జరుగుతాయని ఆయన తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులు ప్రత్యేక అద్యపకులు ఉంటారని ఆయన సూచించారు. ప్రతిఇంటికివెళ్లి క్షుణ్ణంగా ఇంటి వివరాలు తెలుసుకొని జనగణ సర్వేను ప్రతిష్టాత్మకంగా చేయాలని ఆయన సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విన్సెంట్ పాల్, ప్రత్యేక శిక్షణ దారులు ఎంజేరప్ప, వీఆర్వోలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ జయంతి వేడుకలు


విన్సెంట్ జయంతి నిర్వహించిన దృశ్యం

రొళ్ల ఏప్రిల్ 9(ప్రభాతవార్త):

ఆర్డిటి వ్యవస్థాపకులు డాక్టర్ వి న్సెంట్ ఫెర్రర్ 106 వ జయంతి వేడుకలను రొళ్ల మండలం వడ్రహట్టి గ్రామంలో ఆర్డిటి రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున , ఏరియా టీమ్ లీడర్ ఓబులేష్ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి నీవాళ్ళు అర్పించి మాట్లాడారు. వారు మాట్లాడుతూ..చిన్నప్పటి నుంచే పేదలకు సేవ చేయాలనే తపన మెండుగా ఉండేదన్నారు. ఇందుకు సరైన ప్రాంతం కోసం అన్వేషించారనీ. అందులోనూ అనంతపురం జిల్లా వెనుకబాటుతనం, కరువు ఆయన్ను కదిలించాయి. దీంతో జిల్లాలోనే స్థిరపడిపోయి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు. పేదల పాలిట ఆశాజ్యోతి అయ్యారనీ ఖిఅనంతఖి ప్రజల హృదయాల్లో ఖిఫాదర్‌ఖిగా స్థిరపడిపోయారన్నారు.

## నాటు సారా అమ్ముతున్న మహిళ అరెస్ట్

పుట్టపర్తి, ఏప్రిల్ 09, ప్రభాతవార్త


నాటుసార తయారీకై నిలువ చేసిన బెల్లపు ఊటను చూస్తున్న ఎక్సైజ్ పోలీసులు

పుట్టపర్తి ప్రోహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో నల్లమడ మండలం రెడ్డిపల్లి తాండ గ్రామానికి చెందిన ఎం శాంతమ్మ అనే మహిళ నాటు సారా అమ్ముతుండగా సమాచారం అందుకున్న పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి 05 లీటర్ల నాటు సారాయిని స్వాధీనపరుచుకొని, కేసు నమోదుచేసి రిమాండ్ పంపు నిమ్మిత్తము పుట్టపర్తి లోని జే ఎఫ్‌సిఎం కోర్టునందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ 15 రోజులు రిమాండ్ కు ఆదేశించారన్నారు. ఈ దాడులలో ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, ప్రోహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉమ మనోహర్ రాజు , హెడ్ కాన్స్టేబుల్స్ ఎం ప్రసాద్ , కాన్స్టేబుల్స్ మురళి కృష్ణ, నరసింహారెడ్డి, కుమారి, సుమ తదితరులు పాల్గొన్నారు.

## రాతి దూలం పోటీలు విజేతలకు బహుమతి అందించిన :తెదేపా నాయకులు

కనేకల్, ఏప్రిల్ 09 ప్రభాతవార్త


విజేతలకు బహుమతులు అందించిన తెదేపా నాయకులు

శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి దున్నపోతుల రాతి దూలం లాగుడు పోటీలు మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో కనేకల్ మండలానికి చెందిన దాదు మొదటి విజేతగా నిలిచారు. కురువ నాగరాజు రెండవ స్థానం సాధించగా, లాల స్వామి మూడవ స్థానంలో నిలిచారు. పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి, పెద్ద సంఖ్యలో ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు, మాజీ కన్వీనర్ లాలెప్ప, మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ భాష, అనిల్ తదితరులు హాజరయ్యారు. విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారులు, తెలుగుదేశం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి వెళ్లిపోయిన సచివాలయ అధికారులు!

అమరాపురం ఏప్రిల్9 ప్రభాతవార్త


తాళం వేసిన దృశ్యం

మండల పరిధిలోనిఖి బసవనపల్లి గ్రామ సచివాలయం తాళం వేసిన దుస్థితి నెలకొని ఉండడంతో పనుల నిమిత్తము వచ్చే ప్రజలు తీవ ఇబ్బందులు పడిన సంఘటన చోటుచేసుకుంది. మండలంలో అమరాపురం, హేమావతి, తర్వాత మేజర్ పంచాయతీ బసవనపల్లి. ఈ పంచాయతీ పరిధిలో సుమారు 7 గ్రామాలు కలవు. సమస్యలుఎటు నుంచి ఎటు వస్తాయో తెలియదు కానీ బసవనపల్లి పంచాయతీ కేంద్రంలో ఉన్న సచివాలయానికి చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామస్తులు వచ్చి వెనుదిరిగి వెళ్ళిపోతున్న సరే అధికారులు మాత్రం సమయానికి రాకపోవడంతో పాటు కార్యాలయాన్ని తెరచకుండా తాళం వేసుకొని వెళ్లిపోవడం చూసి చాలా బాధతో ప్రజలు వెనుదిరుగాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శి కానీ లేదా ఎంపీడీవో గాని చొరవ తీసుకొని ప్రతిరోజు ఓ ఉద్యోగి అయినా కార్యాలయంలో అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ఆవేదనని తెలిపారు. కార్యాలయానికి వస్తే తాళం దర్శమిస్తుంటే అసలు ఎవరికి చెప్పాలో తెలియక ఉన్న సమస్యలు అలాగే ఉంటాయి. సమయము వృధా అవుతుందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ప్రతి రోజు కార్యాలయం తెరిచి ఉండేటట్లు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

## అనంత ప్రజల ఆశాజ్యోతి.. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్

- జయంతి కార్యక్రమంలో...మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి

గోరంట్ల, ఏప్రిల్ 9 ప్రభాతవార్త


ఫెర్రర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎంపిపి

పేదల పాలిట పెన్నిధిలా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ నిలిచాడని కరువు ప్రాంతంలో ఎన్నో పేద కుటుంబాలను ఆదుకున్నాడని మాజీ ఎంపిపి నిమ్మల విద్యాధరణి పేర్కొన్నారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని జీనంవాండ్లపల్లి వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ సేవాస్ఫూర్తికి జోహార్లు అర్పిస్తున్నామన్నారు. తెలుగునేలపై అడుగుపెట్టి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆరంభించి, అనంత ప్రజల ఆశాజ్యోతిగా ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ వెలుగొందారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆసుపత్రులు, విద్యాలయాలు, స్వయంసహాయక సంఘాలు, క్రీడామైదానాలు, నిరుపేదలకు పక్కా గృహాల నిర్మాణంతో ప్రగతి ప్రదాతగా నిలిచారన్నారు. ఈ ఏడాది ఫాదర్ ఫెర్రర్ జయంతి కానుకగా ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్ఏ అనుమతిని సాధించి, ప్రజలకు నిరంతరాయంగా ఆర్డీటి సేవలు అందేలా కృషి చేసిన కూటమి ప్రభుత్వానికి నిమ్మల విద్యాధరణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిస్వార్థ సేవతో ప్రజల గుండెల్లో చిరకాలం జీవించి ఉండే ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్‌ను స్మరిస్తూ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఓ మీడియా అధినేత వ్యాఖ్యలను ఖండిస్తూ వైసీపీ నిరసన

- మహిళలకు వెంటనే క్షమాపణలు చెప్పాలి
- వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి

గుంతకల్లు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త


సిఐ మనోహర్‌కు ఫిర్యాదు చేస్తున్న వైసీపీ నాయకులు

ఓ మీడియా ఛానల్ అధినేత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం వైసీపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ క్యాంప్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి డిఎస్పి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఖలీల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి మాట్లాడుతూ మహిళలను కించపరిచేలా మాట్లాడిన ఆయన క్షమాపణలు చెప్పాలన్నారు. మీడియా రంగంలో ఉంటూ సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. వైఎస్ఆర్‌సిపి నాయకుల భార్యలను నీచమైన భాషతో దూషించిన ఆ వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. క్షమాపణలు చెప్పకపోగా దిగజారి ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఆ ఛానల్‌ను, పత్రికను రద్దు చేయాలని కోరారు. అనంతరం వ్యాఖ్యలు చేసిన ఆయనను అరెస్టు చేయాలని వన్‌టౌన్ సిఐ మనోహర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, వార్డు ఇన్‌చార్జులు, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోవిందునాయక్


గోవిందునాయక్

గుంతకల్లు, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

వైఎస్ఆర్‌సిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోవిందునాయక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన ఎంపికకు సహకరించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ మిథున్‌రెడ్డి, నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## జనగణన పకడ్బందీగా నిర్వహించాలి


కమిషనర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో జనాభా గణన పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ పుణ్యవతిలు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాల్లో జనాభా లెక్కల సర్వే-2027 శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభమయింది. ఈ సందర్భంగా శిక్షకులు పలు సూచనలు ఇచ్చారు. విధి నిర్వహణ పట్ల మెలకువలను వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ఈనెల 11 వరకు, తదుపరి 15 నుండి 17 వరకు జరుగుతాయని అధికారులు పేర్కొన్నారు. ఆయా కార్యక్రమాల్లో డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ రాంబాబు, శిక్షకులు అహోబిలేసు, జయకుమార్, సాంబశివకుమార్, ఆదినారాయణ, టిపిబిఓ అప్పస్వామి, సెన్సెస్ విభాగం క్లర్క్ శంకర్, విఆర్ఒలు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలి


వైద్య సిబ్బంది మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతులు, బాలింతలు, ఆరు సంవత్సరాలలోపు వయసు ఉన్న చిన్నారుల తల్లులకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించాలని సూపర్‌వైజర్లు గౌరీ, లక్ష్మినారాయణమ్మలు పేర్కొన్నారు. మండలంలోని బేతాపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పు, చక్కెర వినియోగం పట్ల పలు సూచనలు ఇచ్చారు. పిల్లలకు ఫాస్ట్ ఫుడ్‌ను దూరంగా ఉంచాలని తెలిపారు. ఈ నెల 9 నుండి 23 వరకు అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు లలిత, రమాదేవి, మంజుల, సిబ్బంది పాల్గొన్నారు.

## మే 1 నుంచి 31 వరకు పేపర్ రహిత డిజిటల్ గృహ గణన

-జన గణనలో భాగంగా తొలి విడత మొదలు కానున్న ప్రక్రియ
-ఈనెల 16 నుంచి 30 వరకు సెల్ఫ్ ఎన్యుమిరేషన్‌కు అవకాశం
-గృహ గణన ఎన్యుమిరేటర్లు, సూపర్‌వైజర్లకు మొదలైన శిక్షణ


ఎన్యూమిరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న అడిషనల్ చార్జ్ ఆఫీసర్, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

జన గణన-2027లో భాగంగా తొలి విడతగా మే 1వ తేదీ నుండి 31వ తేదీ వరకు పేపర్ రహిత డిజిటల్ గృహ గణన జరుగుతుందని ఎన్యూమిరేటర్లు, సూపర్‌వైజర్లు పకడ్బందీగా గణన నిర్వహించాలని చార్జ్ ఆఫీసర్, తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, అడిషనల్ చార్జ్ ఆఫీసర్, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్, ఏఎస్‌వో ఎం.హేమావతి సూచించారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గృహ గణనపై 4 విడతలుగా ఈనెల 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఎను ్యమిరేటర్లు, సూపర్‌వైజర్ల శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఫీల్డ్ ట్రైనర్లు హరిక్రిష్ణ, సలీమ్‌బాషా మాట్లాడుతూ గణన ఆవశ్యకత, ప్రయోజనాలను వివరిస్తూ పేపర్ రహితంగా హెచ్‌వోఎల్ యాప్ ద్వారా డిజిటల్ పద్ధతిలో గణన నిర్వహించాల్సి వస్తుందని గృహాలను సందర్శించినపుడు 33 రకాల ప్రశ్నలు వేసిన సమాధానాలు తెలుసుకొని నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు. ఈనెల 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్ సౌకర్యం అందుబాటులో ఉంటుందని మొబైల్ ఫోన్‌లో హెచ్‌వోఎల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని ఎవరైనా తమ గృహాలకు సంబంధించిన వివరాలను అందులో నమోదు చేస్తే ఒక నంబర్ వస్తుందని దాన్ని గృహ గణనకు వచ్చిన ఎన్యుమిరేటర్‌కు ఇస్తే వివరాలన్నీ నమోదు అవుతాయన్నారు. 2027 ఫిబ్రవరి నుండి జన గణన ప్రారంభమవుతుందన్నారు. కాగా ఉరవకొండ మండలంలో గృహ గణనకై అధికారులు 140 బ్లాక్‌లను ఏర్పాటు చేసి 138 మంది ఎన్యుమిరేటర్లు, 22 మంది సూపర్‌వైజర్లను నియమించారు.

## 12న ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష

-పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరాయుడు


ప్రభుత్వ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరాయుడు

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 12వ తేదీన ఆదివారం పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరాముడు తెలిపారు. గురువారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు జరుగుతుందని విద్యార్థులు ఉదయం 9 గంటలకే పాఠశాలకు చేరుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష కోసం 117 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని నిబంధనలు పాటిస్తూ పరీక్షకు హాజరుకావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## లేపాక్షిలో జోరుగా సాగిన వేలంపాట

- పార్కింగ్ హక్కులు రూ.36.51 లక్షలు
- వారపుసంతకు రూ.3 లక్షలు

లేపాక్షి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



బస్టాండు వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

లేపాక్షి గ్రామ పంచాయతీ పరిధిలోని వాహనాల పార్కింగ్, వారపు సంత వేలం పాటలు గురువారం ఉత్కంఠభరితంగా కొనసాగాయి. స్థానిక అధికారులు, పోలీసుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ బహిరంగ వేలంలో పాటదారులు పోటాపోటీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహనాల పార్కింగ్ కోసం జరిగిన వేలంలో పాటదారులు ఒకరిని మించి ఒకరు పోటీ పడ్డారు. చివరకు లేపాక్షికి చెందిన సైఫుల్లా అనే వ్యక్తి అత్యధికంగా 36.51 లక్షలకు వేలం పాడి హక్కులను సొంతం చేసుకున్నారు. గతంతో పోలిస్తే ఈసారి ఆదాయం ఆశాజనకంగా పెరిగినట్లు తెలుస్తోంది. అదేవిధంగా గ్రామ వారపుసంత వేలాన్ని నయాజ్ అనే వ్యక్తి 3 లక్షలకు దక్కించుకున్నారు. ఎంపిడిఓ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు పర్యవేక్షణలో ఈ వేలం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఎంజెపి గురుకుల ప్రవేశ పరీక్షలకు సర్వం సిద్ధం

- ఈ నెల 12న 5వ తరగతి, 19న ఇంటర్ ప్రవేశ పరీక్షలు - పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు - ప్రిన్సిపాల్ చందన

లేపాక్షి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస విద్యా సంస్థల ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్షలకు సర్వం సిద్ధమైనట్లు లేపాక్షి ఎంజెపి గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ చందన తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు బ్యాక్‌లాగ్ తరగతుల ప్రవేశాల కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షల వివరాలను వెల్లడించారు. పరీక్షల షెడ్యూల్ ఇలా.. పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 12న ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించనున్నారు. ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష ఈ నెల 19న ఆదివారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. బ్యాక్‌లాగ్ సెట్ పరీక్ష ఈ నెల 19న ఆదివారం మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు గంట ముందుగానే తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, అవసరమైన గుర్తింపు కార్డులను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్ష రాసి, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ విద్యా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే పాఠశాల కార్యాలయాన్ని లేదా అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 12న మోడల్ స్కూల్ 6వ తరగతి ప్రవేశ పరీక్ష

రామగిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

రామగిరి మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశానికి ఈ నెల 12వ తేది పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సర్వేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటలకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. హాల్‌టికెట్‌ను తప్పని సరిగా తమ వెంట తీసుకురావాలన్నారు. ఈ పరీక్షకు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్గఆ ఎంఈఓ-2 శ్రీనివాసులను నియమించారన్నారు.

**12న ఉపాధిహామీ ఓపెన్ ఫోరం :** మండలంలోని ఈ ఏడాది జరిగిన ఉపాధిహామీ పనులపై ఈ నెల 12న ఆదివారం ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గంగావతి, ఏపిఓ శంకర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఓపెన్ ఫోరంకు ఉపాధి హామీ శ్రామికులు, ఉపాధిహామీ పథకంకింద సాగు చేసిన పండ్ల మొక్కలు రైతులు తప్పక హాజరు కావాలని వారు తెలిపారు.

## ఉపాధిహామీ పనులను తనిఖీ చేసిన ఎంపిడిఓ

రామగిరి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

మండల పరిధి లోని గంతిమర్రి వంచాయితీలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపిడిఓ గంగావతి, ఏపిఓ శంకర్‌లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయమే క్షేత్రస్థాయికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఉపాధి శ్రామికునికి ఏప్రిల్ 1వ తేది నుంచి కొత్త ఆర్థిక సంవత్సరంలో మంజూరైన పనులను ఉపయోగించుకోవాలని, అదే విధంగా ఎక్కువ మంది ఉపాధి కూలీలు పనికి వచ్చే విధంగా పనులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. కూలీల హాజరు ఎన్‌ఎంఎంఎస్ యాప్ ద్వారా పనులను పరిశీలించారు. జలదార జలహారతికి సంబంధించిన పనులను వెంటనే గుర్తించాలని సిబ్బందికి తెలియజేశారు. వీరి వెంట ఫీల్డ్ అసిస్టెంట్ మాధవరెడ్డి, మేట్స్ పాల్గొన్నారు.

# వైకాపా ఆధ్వర్యంలో సర్పంచ్ నాగవేణి జితేంద్రకు ఘన సన్మానం

అమరాపురం ఏప్రిల్ 9 ప్రభాతవార్త



సర్పంచ్ నాగవేణి హితేంద్రకు ఘన సన్మానం దృశ్యం

మండల పరిధి లోని వలస గ్రామంలోస్థానిక సర్పంచ్ నాగవేణి జితేంద్రకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా వైకాపా రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు మాట్లాడుతూ వైకాపా తరపున నిలిచిన నాగవేణి జితేంద్రను సర్పంచ్ గా ఎన్నుకోవడం జరిగిందని అయితే జితేంద్ర సర్పంచ్ గా కాకుండా ప్రజా సేవకుడిగా పనిచేయడంతో ప్రజల మన్ననలను పొందారని ఈ సందర్భంగా కొనియాడారు. నిధుల కొరత ఉన్న కూడా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో పనిచేశారని భవిష్యత్తులో కూడా వైకాపా బలపరిచే అభ్యర్థిని సర్పంచ్‌గా ఎన్నుకోవాలని ఆయన సూచించారు. పంచాయతీ వైకాపాకన్వీనర్ నాగేంద్రప్ప మాట్లాడుతూ గతంలో ఎంతోమంది సర్పంచులను ఎన్నుకున్నామని కాని చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికి తగినటువంటి గుర్తింపునిస్తూ గ్రామపంచాయతీపరిధిలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తూ ఐదుసంవత్సరాలు సర్పంచ్ పదవికాలాన్ని తనసొంతపనిగా విధులను నిర్వర్తించినటువంటి ఏకైక సర్పంచ్ నాగవేణి హితేంద్రని కొనియాడారు. జితేంద్ర మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని మీ అభిమానాన్ని ఎప్పుడు మర్చిపోనని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ వైకాపా అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న ,వైకాపా మండల కన్వీనర్ శ్రీ లోక్నాథ్, నాగేంద్రప్ప, సీనియర్ నాయకులు ప్రసాద్ ఆటో తిప్పయ్య, హలుకూరు రామ్మూర్తి మను, యువ నాయకుడు మల్లికార్జున రంగప్ప, రామచంద్రప్ప, లాయర్ బసప్ప మరియు స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగవేణి హితేంద్ర మాట్లాడుతూ కాలంముగియడంతో ఈ గ్రామ పంచాయతీ ప్రజలు నన్ను గుర్తించి ఇంత భారీగా సన్మానం చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా పాదర్ విన్సెంట్ ఫెర్రర్106 జయంతి వేడుకలు

గుమ్మఘట్ట ఏప్రిల్ 09 ప్రభాత వార్త



ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన గోనభావి గ్రామస్థులు

దేవుని దయలో మండల పరిదిలో ఆయా గ్రామాల్లో మరియు గోనబావి గ్రామము ఫాదర్ ఫెర్రర్ ఏరియా నందు పాదర్ విన్సెంట్ ఫెర్రర్ జన్మదిన వేడుకలు విజయేత్సవముగా జరిగింది పేదలు పెన్నిది, మానవత్వ మానవాది విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపి మహిళలకు ఆత్మస్థైరం , ఆత్మగౌరవం నింపి అనేక మంది పేదలకు గృహ నిర్మాణాలు సహాయం చేసి వైద్య ఆసుపత్రులను నిర్మించి అనేకమందికి వైద్యం అందించి సహాయం చేసిన గుణములు కలిగిన ఆర్‌డిటి వ్యవస్థాపకులు కీర్తిశేషులు డాక్టర్‌ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గొప్ప త్యాగమూర్తని ఈ 106వ జయంతివేడుకలలోకమ్యూనిటీ ఆర్గనైజర్ తిప్పన్న కొనియాడారు.కమ్యూనిటీ ప్రజలుఎంతోసంతోషముతో ఫాదర్ ఆశయాలను స్మరించుకొని సంబరంతో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని మజ్జిగ పానీయమును అనేకులకు దాహార్తి తీర్చడమైనది ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు తిప్పేస్వామి గురుస్వామి మారెన్న చిన్నమల్లేసి , వన్నూరు స్వామి ఏసేపు మారెన్న వన్నూరు స్వామి , మాజీ సర్పంచ్ దుర్గమ్మ కుమారుడు యల్లప్ప మరియు కమ్యూనిటీ సభ్యులు వెంకటేషప్ప సుందర్ రాజు చిన్న మల్లేసి కొల్లాపూరి సాల్మన్ వన్నూరు స్వామి తిప్పే స్వామి వన్నూరప్ప జంబునాథ్ గోవింద్ మాంతన్న యూత్ ఆనంద్ వినోద్ కొల్లయ్య గణేష్ కేశవ్ మారెన్న ,మహిళలు చిన్నారులు అనేకమంది కమ్యూనిటీ ప్రజలు పాల్గొన్నారు.

## మెప్మా సిబ్బందికి టిన్నుల పంపిణీ

గుత్తి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



టిన్నులు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపాలిటీలో ఉన్న మెప్మా సిబ్బందికి గురువారం హోమ్ కంపోస్ట్ తయారు చేసే నిమిత్తం టిన్నులను కమిషనర్ జబ్బార్‌మియా పంపిణీ చేశారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఈ మెటీరియల్‌ను అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఈ హేమచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, మెప్మా టిఎంసి చంద్రశేఖర్, సిఓ షరీఫ్, కోఆర్డినేటర్ వెంకటేష్, ఆర్పీలు పాల్గొన్నారు.

# తోటి వారికి సహాయపడినప్పుడే మనిషి విలువ తెలుస్తుంది

బత్తలపల్లి, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ఫాదర్ పెర్రర్ విగ్రహం వద్ద నివాసలర్పిస్తున్న గ్రామస్తులు. ఆర్జీటి సిబ్బంది

తోటి వారికి సహాయం చేసినప్పుడే మనిషి విలువ తెలుస్తుందని, దానిని అనుసరించి, ఆచరించిన వ్యక్తి ఆర్డీటి వ్యవస్థాపకులు, దివంగత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ అని ఆర్డీటి రీజనల్ డైరెక్టర్ హనుమంతరాయుప్ప అన్నారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో ఫాదర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కోడేకండ్ల.



హుండీని పగులగొడుతున్న కాలనీవాసులు

ఈదుల ముష్టూరు జ్వాలాపురం, మాల్యవంతం, రాఘవంపల్లి తదితర గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంకు ఆర్డీ హనుమంతప్ప ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బత్తలపల్లి మండలంలో వేడుకలను ప్రజలు స్వచ్ఛంధంగా నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలో సంస్థ అనేక సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. మంచి పని చేసినప్పుడు, తోటి మనుషులకు సాయపడినప్పుడే ఫాదర్కు మనం ఇచ్చే నిజమైన నివాళంటూ వివరించారు. అలా అయితే ఆయనకు ఆనందమన్నారు. ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను తెలుసుకొని ఎంతోమంది వ్యాపారవేత్తలు, ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగస్తులు. నాయకులు స్పందించి విరాళాలు అందివ్వడం సంతోషమన్నారు. విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞలు తెలిపారు. మరిత మంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో హుండీలను పంపిణీ చేశారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లోని ప్రజలు పాదర్ విన్సెంట్ ఫెర్రర్, మాంచో ఫెర్రర్ చిత్రాలను ఊరేగింపు నిర్వహించారు. సంజీవపురం వద్ద ఫాదర్ విగ్రహం ముందు సినీనటుడు మహేష్ ఫ్యాన్స్ అధ్యక్షులు నంద ఆధ్వర్యంలో బర్త్డే కేకును కట్ చేయించారు. ప్రజా సంఘాల నాయకులు ఫాదర్ ఫెర్రర్ ఘాట్ వద్దకు చేరుకుని పుష్పగుచ్చాలను ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిటి సంఘాలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జలధార జల హారతి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి ఇరిగేషన్ ఏఈ భార్గవ్



మాట్లాడుతున్న ఇరిగేషన్ ఏఈ దృశ్యం

అమరాపురం ఏప్రిల్ 9ప్రభాతవార్త

మండల పరిధిలోని హేమావతి, నిద్రగట్ట గ్రామపంచాయతీలలో గురువారం జలధార, జల హారతి కార్యక్రమంపై ఇరిగేషన్ ఏఈ భార్గవ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఏ ఏ ప్రాంతాలలో ఫారం ఫండ్ నీటి కుంటలు తదితర కార్యక్రమాల ఏర్పాటు గురించి వివరించడంతోపాటు ప్రతిపాదనలను తయారు చేయడానికి స్థానిక చెరువు నీటి సంఘం మరియు రైతుల ద్వారా వివరాలను సేకరించారు. భూగర్భ జలాన్ని పెంపొందించడానికి ముఖ్యంగా నీటిని ఒడిసి పట్టి నీటి గుంతలను ఏర్పాటు చేస్తే భూగర్భ జలం పెరిగి తాగునీటికి సాగునీటికి అనుకూలంగా ఉంటుందని ఇరిగేషన్ ఏఈ భార్గవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీవో శివన్న మాట్లాడుతూ ఉపాధి హామీకి అనుసంధానం చేసి రాబోవు వంద రోజుల్లో, ఏ ఏ పనులు అయితే గుర్తించి మంజూరుకు పంపించి తక్షణమే మంజూరు పొందిన తర్వాత 80 రోజుల్లో పనులు పూర్తి చేసి భూగర్భ జలం పెంపునకు కృషి చేయాలని వర్షపు ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భూగర్భజలం పెరగడానికి కృషి చేయాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఈ ఈరన్న టెక్నికల్ అసిస్టెంట్లు సుకూర్, పంచాయతీ కార్యదర్శి ఈరన్న ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్ర ,గౌడ రంగప్ప, ఎర్రగుంటప్ప, చెరువు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు టిడిపి పంచాయతీ కన్వీనర్ తిప్పజ్జ, నరసింహస్వామి మరియు ,సిబ్బంది స్థానిక నాయకులు రైతులు గ్రామసభలో పాల్గొన్నారు.

# శ్రీవారి నూతన రథం తయారీకు రూ.1.16 లక్షలు విరాళం

-ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



నూతన రథం తయారీకు విరాళం అందిస్తున్న పుష్ప సునీత, చంద్రశేఖర్

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి వారి నూతన రథం తయారీకుగాను ఉరవకొండ పట్టణానికి చెందిన పుష్పా సునీత, బి.చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు గురువారం 1,16,001 రూపాయలు విరాళం అందించారని ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు తెలిపారు. దివంగత భూసన పురుషోత్తం జ్ఞాపకార్థం వారు ఈ మేరకు నగదును అందజేశారన్నారు. దాతల కుటుంబానికి ఆలయ ఈవో ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# నియోజవర్గ బెస్త సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక

-అధ్యక్షులుగా ఎర్రిస్వామి, ప్రధాన కార్యదర్శిగా రామన్న



బెస్త సేవా సంఘం నూతన కమిటీ బాధ్యులు

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గ బెస్త సేవా సంఘం నూతన కమిటీ ఎన్నికైందని కమిటీ బాధ్యులు గురువారం తెలిపారు. పట్టణంలోని గవిమఠంలో జరిగిన విస్తృతస్థాయిసమావేశానికి బెస్తసేవాసంఘం జిల్లా అధ్యక్షులు కె.వి.రమణ, ఉపాధ్యక్షులు గంగప్ప,వర్కింగ్ ప్రసిడెంట్ హరినాథ్, కోశాధికారి నాగేంద్రలు హాజరుకాగా వారిసమక్షంలో నూతనకమిటీను ఎన్నుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా ఎర్రిస్వామి, ప్రధాన కార్యదర్శిగా రామన్న, కోశాధికారిగా సాయితోపాటు ఐదుగురు చొప్పున ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు కె.వి.రమణ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలోనూ బెస్త సేవా సంఘం కమిటీలు ఏర్పాటు చేయాలని అప్పుడే బెస్తలకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయడానికి వీలుంటుందన్నారు. బెస్తల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపమైన గంగమ్మ జాతర, భీష్మ ఏకాదశి, వ్యాస పూర్ణిమ పండులను వాడవాడలా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# గర్భస్థ కాలంలో జాగ్రత్తలు పాటిస్తే తల్లి, బిడ్డ సురక్షితం

- నేచురో తెరపి వైద్యురాలు డాక్టర్ గోగినేటి సుమన

- రాకెట్ల డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న వైద్యురాలు డాక్టర్ గోగినేటి సుమన

గర్భిణీ స్త్రీలు గర్భస్థ కాలంలో ఆరోగ్య పరీక్షలు, ఆహారం తదితర అంశాలపై జాగ్రత్తలు తీసుకుంటే ప్రసవం తరువాత కూడా తల్లి, బిడ్డ సురక్షితంగా ఆరోగ్యంగా ఉంటారని నేచురో తెరపి వైద్యురాలు డాక్టర్ గోగినేటి సుమన అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో గురువారం రాకెట్ల డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య అవగాహన సదస్సు ఫోరం గౌరవాధ్యక్షులు నెట్యం రమణ అధ్యక్షతన జరుగగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గోగినేటి సుమన మాట్లాడుతూ గర్భవతులు ప్రతినిత్యం తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు భుజించాలని అప్పుడే రక్త హీనత లేకుండా బలంగా ఉంటారన్నారు. అంతకు మునుపు పీహెచ్‌సీలో సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో జరిగింది. గర్భవతులకు మోపిడి గ్రామానికి చెందిన అనీల్, శిల్ప దంపతులు తమ కుమారుడు తారక్ పుట్టినరోజు సందర్భంగా భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ షఫీ, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, స్టాఫ్ నర్సులు అనీత, సునీత, ఎల్‌టీ విజయప్రసాద్, ఫార్మసీ ఆఫీసర్ మంగమ్మ, ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

-ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు, కేక్ కటింగ్



ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

పట్టణంలోని గుంతకల్లు బస్టాండ్ కూడలిలో ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం ఏర్పాటుకు గురువారం ఎంఆర్‌పీఎస్ భూమిపూజ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పీఏసీఎస్ ఛైర్మెన్ ప్యారం కేశవానంద, టీడీపీ పట్టణ అధ్యక్షులు మాదినేని రామాంజినేయులు, మండల కార్యదర్శి మోపిడి గోవిందు తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకొని జరిగిన ఈ కార్యక్రమంలో కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచి పెట్టి అనంతపురం జిల్లాకు ఫెర్రర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజు, రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు కౌకుంట్ల రవి, వజ్రకరూరు ఎంఈవో సి.ఎర్రిస్వామి, సీనియర్ నాయకులు ఎం.జయప్రకాష్, జైభీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు ఎం.తమ్మన్న, అధ్యక్షులు లేపాక్షి, ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి మధు, ఎంఆర్‌పీఎస్ డివిజినల్ కార్యదర్శి ఎం.రామాంజినేయులు, తాలుకా అధ్యక్షులు రాంపురం చెన్నప్ప, ఉపాధ్యక్షులు కౌకుంట్ల సురేష్, నాయకులు రామకృష్ణ, ఓబులేసు, మీనుగ పెద్దన్న, చాబాల ఈశ్వరయ్య, తిప్పయ్య, సురేష్, రాజశేఖర్, రాము నాగేంద్ర, సుధాకర్, యం.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకొని సూచనలు పాటించాలి

-ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్‌లో వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి చందన



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

గర్భవతులు తప్పనిసరిగా అన్ని పరీక్షలు చేయించుకొని సూచనలు పాటించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ లక్ష్మి చందన అన్నారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీలో గురువారం ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించి వైద్యులు డాక్టర్ సారికతో కలిసి మాట్లాడుతూ గర్భవతులు కాన్పులు ఆసుపత్రుల్లోనే చేయించుకోవాలని తద్వారా తల్లి, బిడ్డ సురక్షితంగా ఉంటారన్నారు. అవసరాన్ని బట్టి గర్భవతులు 104, 108, 102 అత్యవసర వాహనాలను వినియోగించుకోవాలని సూచించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ మాట్లాడుతూ సకాలంలో పరీక్షలు చేయించుకోవడం ద్వారా హైరిస్క్ గర్భవతులను గుర్తించి అవసరమైన సేవలు అందించడానికి వలుంచుకుందన్నారు. గర్భవతులు గ్రామాల్లో అందుబాటులో ఉండే తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు భుజించాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఉడికించిన కోడిగుడ్డు, ఖర్జూరాలు, చిక్కీలు తినడం ద్వారా రక్తహీనతకు గురికాకుండా సురక్షితంగా ఉంటారన్నారు. గర్భిణీలకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో అరుణకుమారి, హెల్త్ సూపర్‌వైజర్ యుగంధర్, ఆరోగ్య సహాయకుడు ప్రసాదరావు, స్టాఫ్ నర్సు వసుంధర, ల్యాబ్ టెక్నీషియన్ భవాని, ఎంఎల్‌హెచ్‌పీలు జ్యోతి, పవన్‌కళ్యాణ్, ప్రియాంక, మౌనిక, ఏఎన్ఎం కళావతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంధత్వంతో బాధపడుతున్న క్లాస్‌మేట్‌కు రూ.70వేలు ఆర్థిక సాయం

-1975-78 ఆర్ట్స్ కాలేజీ బీకాం బ్యాచ్ విద్యార్థుల తోడ్పాటు

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ఉప్పర శివన్నకు ఆర్థిక సాయం అందిస్తున్న తోటి పూర్వ విద్యార్థులు

కాల క్రమేనా పూర్తిగా చూపు కోల్పోయి అంధత్వంతో బాధపడుతున్న ఉరవకొండ పట్టణంలోని ఉప్పర వీధిలో నివాసముండే తమ క్లాస్‌మేట్ ఉప్పరి శివన్నకు 1975-78 అనంతపురం ఆర్ట్స్ కళాశాల బీకాం పూర్వ విద్యార్థులు 70వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. గురువారం ఉప్పరి శివన్న ఇంటికి వెళ్లిన పూర్వ విద్యార్థులు ఆయనకు శాలువాకప్పి సన్మానించి నగదును అందజేశారు. మార్చి 23వ తేదీన ఆర్ట్స్ కళాశాలలో జరిగిన రీ యునియన్ సమావేశంలో పాల్గొన్న సమయంలో ఉప్పరి శివన్న పరిస్థితిని గమనించిన తోటి పూర్వ విద్యార్థులు అప్పటి అధ్యాపకులు ఎం.ఎస్.కేశవరెడ్డి ప్రోద్భలంతో చేయి చేయి కలిపి విరాళాలు వసూళుచేసి సాయం అందించడం విశేషం. ఈ సందర్భంగా ఉప్పరి శివన్న, కుటుబ సభ్యులు మాట్లాడుతూ తోటి పూర్వ విద్యార్థులు, నాటి అధ్యాపకులు కేశవరెడ్డి చేసిన సాయాని ఎప్పటికీ మర్చిపోలేనని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టి.గణేష్‌బాబు, వై.గంగిరెడ్డి, ఆర్.నరసింహారెడ్డి, జి.గిరయ్య, నాగరాజు పాల్గొన్నారు.

# వ్యాసాపురంలో 453 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

-రీ సర్వే గ్రామంలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమం



రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న తహశీల్దార్ భోగనగౌడ్

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని రీ సర్వే గ్రామమైన వ్యాసాపురంలో గురువారం 453 మంది రైతులకు తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్ పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామ సచివాలయంలో సాయంత్రం నిర్వహించిన మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో ఇటీవల గ్రామంలో జరిగిన రీ సర్వే వివరాలను వెల్లడించిన అనంతరం ప్రభుత్వ రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో 467 ఖాతాదారులకు సంబంధించి 453 మందికి పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నామని మిగిలిన వారికి సంబంధించిన పాసుపుస్తకాలు కూడా త్వరలోనే అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కె.సీతారాములు, రీ సర్వే డీటీ పవన్‌కుమార్, మండల సర్వేయర్ రత్నాకర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# డీజీహెచ్‌ఎస్‌ఎస్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

-120 మందికి వైద్య పరీక్షలు, మందుల పంపిణీ



ఉచిత వైద్య శిబిరంలో వైద్యులు రోగులను పరీక్షిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త

ఆర్డీటీవ్యవస్థాపకులు ఫాదర్‌విన్సెంట్ ఫెర్రర్ జయంతిని పురస్కరించుకొని దళిత గిరిజన హక్కుల సాధన సమితి (డీజీహెచ్‌ఎస్‌ఎస్) ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్డీటీ ఫీల్డు కార్యాలయం ఆవరణంలో గురువారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. సమతి వ్యవస్థాపకులు మీనుగ గోపాల్ నేతృత్వంలో జరిగిన వైద్య శిబిరంలో అనంతపురంకు చెందిన శ్రీ వర్ష హాస్పిటల్‌కు చెందిన వైద్యులు డాక్టర్ సుప్రజ చౌదరి బృందం 120 మంది రోగులకు సాధారణ పరీక్షలతోపాటు రక్త, కంటి, మధుమేహం, గుండె పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేస్తూ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీనుగ గోపాల్ మాట్లాడుతూ పేదల పెన్నిధి ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ పేద అట్టడుగు వర్గాల వారికి చేసిన సేవలు అజరామరమని కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించడానికి తమవంతుగా వైద్యశిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా, కులసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమ్మవారికి 16 గ్రామాల జ్యోతులు సమర్పణ

రొళ్ల ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):



జ్యోతుల ముందు నాట్యం చేసుకొని వస్తున్న పోతుల రాజు

మండల పరిధి లోని రత్నగిరిలో వెలిసిన శ్రీ కొల్లాపూరి మహాలక్ష్మి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఆయా గ్రామాల్లో జ్యోతుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పది రోజులు పాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రత్నగిరి పరిసర ప్రాంతాల్లోని 16 గ్రామాల్లో ప్రజలు కొల్లాపూరి మహాలక్ష్మికి జ్యోతులు ఉత్సవాలు నిర్వహించరు. మండలంలోని వన్నారన్నపల్లి, హనుమంతనపల్లి, హులికుంట, దొమ్మరహట్టి, వన్నప్పపాళ్యం, గిరేనాయన పాళ్యం,దాసప్పపాళ్యం, టీడీపల్లి, కొడగార్లగుట్ట,గిడ్డ బొమ్మనహళ్లి,గ్రామాల్లో జ్యోతుల ఉత్సవాలు చేపట్టరు. దేవాలయాల్లో అమ్మవారికి ఉదయం నుంచి సుప్రభాత సేవలు అభిషేకాలు కుంకుమార్చన వంటి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అమ్మవారికి వివిధ పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో మహిళలు ఉపవాస దీక్షతో బియ్యం పిండితో చేసిన సెలిమిడిని జ్యోతులుగా చేసుకొని మేళతాళలతో వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి దేవాలయాలకు చేరుకుని ప్రదక్షిణలు చేసి అమ్మవారికి అర్పించారు. ఈ సందర్భంగా పోతురాజు నాట్యం చేసుకుంటూ ఊరేగింపుగా దేవాలయం "చేరుకున్నారు. పోతురాజు నాట్యం చేస్తూ భక్తులను పరవశింపచేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదం వినియోగం తో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# లత్తవరం గ్రామంలో 20 ఎల్‌ఈడీ సోలార్ లైట్ల ఏర్పాటు

-మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలతో ఏర్పాటు చేశామన్న మాజీ సర్పంచ్

ఉరవకొండ, ఏప్రిల్ 9 ప్రభాతవార్త



ఎల్‌ఈడీ సోలార్ లైట్లను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో నూతనంగా 20 ఎల్‌ఈడీ సోలార్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప గురువారం తెలిపారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు గ్రామ ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తల సహకారంతో గ్రామంలోని వివిధ ప్రదేశాల్లో ప్రజల సౌకర్యార్థం లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

